కర్నూలు | నంద్యాల
వార్త
15 డిసెంబరు 2022 గురువారం పేజీలు 4

# సైబర్ నేరాలు,రుణ యాప్‌ల పై ప్రత్యేక దృష్టిసారించండి - ఎస్పీ రఘువీరారెడ్డి



**బేతంచెర్ల,డిసెంబర్14, ప్రభాతవార్త:**

నంద్యాల జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ రఘువీరారెడ్డి బుధవారం బేతంచెర్ల పోలీస స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సైబర్ నేరాలు,రుణ యాప్‌ల పై ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్రత్యేక దృష్టి పెట్టి ఉండాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు.అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు.స్టేషన్‌లో ఉన్నటువంటి కేసులకు సంబంధించిన ప్రాపర్టీని పరిశీలించి ఆయా కేసులకు సంబంధించి వివరాలను ఆరా తీశారు.స్టేషన్ పరిసరాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ స్టేషన్ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు,రుణయాప్‌ల నేరాలను మినహాయిస్తే మిగిలిన నేరాల పై ప్రత్యేక టీమ్‌లు పనిచేస్తున్నాయన్నారు.సైబర్ నేరాలు, రుణ యాప్‌ల పై కూడా ప్రత్యేక టీమ్‌లతోపాటు స్థానికంగా ఎప్పటికప్పుడు ప్రజల్లో అవగాహన పెంచుతూ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.ఆయనతోపాటు సీఐ ప్రీతమ్‌రెడ్డి,సిబ్బంది ఉన్నారు.



## నంద్యాల్లో.. కిడ్నాప్ కలకలం

- సెక్యురిటిని నిర్భందించి చిత్రహింసలు పెట్టిన వైనం
- నందిపైపుల ఎండి సుజల,మరో .. నలుగురిపై కేసునమోదు

**నంద్యాల క్రైం, డిసెంబరు 14, ప్రభాతవార్తః** ఈనెల 9తేదిన నంది పైపుల ఫ్యాక్టరీలో సెక్యురిటి గార్డుగా పనిచేస్తున్న జమాల్‌బాష అనే వ్యక్తిని కిడ్నాప్‌చేసి నిర్భందించి చిత్రహింసలు పెట్టిన వైనం..సెక్యూరిటి జమాల్‌బాష భార్య తన భర్తను నందిపైపుల యజమాని ఎండి సుజల, మరో ఐదు మంది కలిసి చిత్రహింసలు పెట్టి, కొట్టి గాయ పరిచారని జమాల్ బాష ఎస్పీవైరెడ్డి ఫ్యాక్టరీలో సెక్యూరిటిగా ఉంటూ ఫ్యాక్టరీ వర్కర్లకు భోజనానికి సరఫరా చేసే బియ్యంలో అవినీతికి పాల్పడ్డారని ఈక్రమంలో జమాల్‌బాషను నందిఫ్యాక్టర్ ఎండి, విశ్వనాధ్, మహేశ్వర్‌రెడ్డి, శశిరెడ్డి, వంశీలు కలిసి కిడ్నాప్‌కు పాల్పడ్డారని తెలిపారు. సెక్యూటిరి భార్య తన భర్తను నిర్భందించి కొట్టి దాడిచేశారు. నిర్భందం నుంచి వదిలేయాలని యాజమాన్యాని ని కోరింది. రూ.15 లక్షలు బియ్యాన్ని దోచివేశారని ఎట్టిపరిస్థితు ల్లో సెక్యూరిటిని వదిలేదిలేదని యాజమాన్యం గట్టిగా చెప్పింది. దీంతో బాధితురాలు భార్య హైకో ర్టును అశ్రయించింది. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో నంద్యాల త్రీటౌన్ సిఐ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన ముఖ్యమైన వ్యక్తులు దివంగత నేత ఎంపి

# రైతు ఏమైతే మాకేంటి.. కాసులే ముఖ్యం..!

- వ్యవసాయశాఖ అధికారుల తీరు
- విత్తనాలు, పంట రసాయనిక ఎరువుల కొనుగోలులో ఆమ్యామ్యలు..!?



రైతే రాజు, దేశానికి రైతే వెన్నముక.... రైతుకు ప్రకృతి అనుకూలిస్తేనే పంట.... దేవుడు కనికరిస్తే చేతికి వచ్చిన పంటను అమ్మి సొమ్ము చేసుకునేంత వరకు రైతుల ముఖంలో ఆనందం ఉంటుంది. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారవు.. రైతులకు ప్రకృతి అనుకూలించడమే ఒక వరం. రైతుకు అదిచేస్తాం ఇదిచేస్తామని కల్లిబొల్లిమాటలతో మభ్యపెడుతూ రైతులను నట్టేట ముంచుతున్న కోకోళ్ళలు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ విత్తనాలకు, ఎరువులకు అడ్డాగా మారింది. వామపక్ష సంఘాలు,ప్రజలు, రైతులు అందోళన చేసినప్పటికి తాత్కాలికంగా సమసిపోయినా తిరిగి అదే పునరావృతమవుతున్న సంఘటనలు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి.

నంద్యాల, ప్రభాతవార్తః

వ్యవసాయశాఖ పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాలు, విత్తనాల కంపెనీలు, దుకాణాలు వందల సంఖ్యలో ఉన్నాయి. ఆ దుకాణాలకు అనుమతులు ఇచ్చే వ్యవసాయశాఖ నిబంధనలు పాటించకపోవడంతో వ్యాపారస్థులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు రైతులను నట్టెట ముంచిన సంఘటనలు ఇటీవల కాలంలో చోటుచేసుకున్నాయి. పాణ్యం, గడివేముల, బండిఆత్మకూరు, గోస్పాడు, ఆళ్లగడ్డ, నంద్యాల, చాగలమర్రి, శిరివెళ్ల, రుద్రవరం, దొర్నిపాడు, మహానంది మండలాల్లో పత్తి విత్తనాలు నాటి వందరోజులు గడిచినా కాయకు పత్తిరాక సుమారుగా 5 వేల హెక్టార్లలో పత్తిపంట దెబ్బతినిందని రైతులు రోడ్డెక్కి అందోళన చేశారు.

• వివరాలు 2లో

# జిల్లాలో 490 మంది సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరు

- జీతాలు నిలిపివేయండి - కలెక్టరు అదేశాలు
- ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

**నంద్యాల విద్య, డిసెంబరు 14, ప్రభాతవార్తః** గతవారం రోజులుగా జిల్లా వ్యాప్త ంగా సచివాలయ సిబ్బంది 490 మంది గైర్హాజరయ్యారని వారి జీతాలు నిలిపివేయాలని కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశిస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సచివా లయ సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండి ప్రతిరోజు కనీసం 10 మెరుగైన సర్వీసులు అందించాలని కలెక్టరు ఎంపిడి ఓలను అదేశించారు. కలెక్టరు మాట్లాడుతూ వివిధ సమస్యలపై సచివాలయాలకువచ్చే ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిస్కరించాలని అందుకు సిబ్బం దికి సలహాలు, సూచనలు ఇవ్వా లని అందుకు సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఎంపిడిఓలను అదేశించారు. సిబ్బ ంది బయోమెట్రిక్ హాజరు 95 శాతం ఉండాలన్నారు. అనధికారి కంగా గైర్హాజరైనా దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నా సిబ్బందికి నోటీసులు జారీచేయాలని జడీ ్పడి ప్యూటి సిఇఓను అదేశించారు. గత వారంలో జిల్లావ్యాప్తంగా 490 మంది సచివాలయ సిబ్బ ంది విధులకు హాజరుకాలేదని విధులకు గైర్హాజరైన సిబ్బదికి జీతభత్యాలు నిలుపుదల చేయాలన్నారు. నందికోట్కూరు, ఆళ్ల గడ్డ, నంద్యాల అర్బన్ ప్రాంతాల్లో పెండింగ్‌లో వున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను పూర్తిచేయాలని మున్సిపల్ కమి షనర్లను కలెక్టరు అదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కే ంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు తదితర ప్రాధాన్యత భవన నిర్మాణల పనులు లక్ష్యం గడువు లోగ పూర్తిచేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలని అదేశిం చారు. జిల్లాలోని 259జగనన్న లేఅవుట్ లలో నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం,అప్రోచ్‌రోడ్లు తదితర అన్నిరకాల సౌకర్యాలు కల్పించామని కన్వర్షన్‌చేయాలని అదేశించారు.జడ్పీడిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, పంచా యితీరాజ్ ఎస్ ఇ రాంమోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మనోహార్, హౌసింగ్ పిడి రామశేషు, డిఆర్ డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు సంబంధిత





## గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా బలోపేతం చేయాలి

**ఆదోని,డిసెంబరు 14,ప్రభాతవార్త :** గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు తహశీల్దార్,ఎంపిడిఓలను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో గ్రామ,వార్డు సచివాలయాల పనితీరు, తహశీల్దార్లు,ఎంపిడిఓల భాద్యతలు, విద్యా శాఖ పనితీరు అంశాలు అజెండాలుగా సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు,ఎంపిడిఓలు,మండల విద్యా శాఖ అధికారులు,ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

• వివరాలు 2లో



## ఇద్దరు మహిళలు.. దారుణహత్య..!

**కర్నులు,( ఓర్వకల్ ) డిశంబరు 14, ప్రభాతవార్త :** ఓర్వకల్ మండల పరిధిలోని నన్నురు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు బుదవారం దారుణహత్యకు గుర్తెయ్యారు. బందువులు,పోలీసులు తెలిపిన మేరకు వివరాలు గ్రామానికి చెందిన కురువ గోగన్న కుమారుడు పెద్ద రామగోవిందు, చిన్న రామగోవిందులు వ్యవసాయం చెస్తూ జీవిస్తున్నారు.పోలం పనులో భాగంగా ఈ అన్నదమ్ముల భార్యలు రేణుక, రామేశ్వరమ్మలు పశువుల గడ్డికోసం అని ఉదయం పోలాని వెళ్లారు. అయితే సాయంత్రానికి కూడా ఇంటికి రాక పోవడంతో భార్యల కోసం అన్నదమ్ములు వెతుకుంటూ పోల్లానికి వెళ్లారు అయితే కందిపోలంలో ఇద్దరి భార్యలు మృతదేహాలు పడి వుండం చూసి బోరున విలపించారు. ఒక మహిళను గోంతు కోసి చంపగా మరో మహిళను తలపై రాళ్లతో కోట్టి చంపారు ఈగటన జిల్లాలో సంచలనంగా మారింది. గ్రామంలో తీవ్రవిషాదాన్ని నింపింది.ఈ మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారా లేదా ఎమైనా కుంటుంబ కలహాలు ఉన్నాయి లేక పాత కక్షలు ఉన్నాయి అనే కోనంలో పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.






## రావ్ బహదూర్ శేషారెడ్డికి ఘన నివాళి

**బేతంచెర్ల,డిసెంబర్14,ప్రభాతవార్త:** మండలంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి చిరస్మరణీయుడిగా నిలిచిన రావ్ బహదూర్ బుగ్గన శేషారెడ్డి 49వ వర్ధంతి సందర్భంగా బుధవారం శేషారెడ్డి హైస్కూల్ ఆవరణంలో ఐటీఐ,జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఐటీఐ ప్రిన్సిపాల్ సూరప్ప,జిల్లా పరిషత్ పాఠశాల హెడ్‌మాస్టర్ హరికృష్ణలు ఈ సందర్భంగా మాట్లాడుతూ రావ్ బహదూర్ శేషారెడ్డి ఎంతో ముందుచూపుతో బేతంచెర్ల పట్టణంలో విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ శేషారెడ్డి హైస్కూల్,శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల, వెటర్నరీ వైద్యశాలను నిర్మించడం జరిగిందన్నారు.అలాగే సామాజిక స్పృహతో కొట్టారెడ్డి కళ్యాణశాల,సిద్దప్ప దేవాలయం, దుర్గమ్మ దేవాలయం నిర్మించడం జరిగిందన్నారు.ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టిన శేషారెడ్డి ఎన్నటికి చిరస్మరణీయుడేనని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రంగారెడ్డి,సిబ్బంది,ఐటీఐ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి శిక్షణ

**గడివేముల, డిశంబర్14, ప్రభాతవార్త ;** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జీపీడీపీ 2023-24 ప్రణాళిక లపై బుధవారం నాటితో శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు వాఇవారి శాఖల గురించి క్లుప్తంగా వివరించి, జీపీడీపీ 2023-24 సంవత్సరంలో చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పల్లె అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పల్లెల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ విజయసింహారెడ్డి, ఈఓపీఆర్డీ ఖాలిక్‌బాషా, వివిధశాఖల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భూసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**చిప్పగిరి,డిసెంబరు 14,ప్రభాతవార్త :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాల్లో భూసర్వే పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ,డిప్యుటి విజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. బుధ వారం మండల తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి భూసర్వే కార్యక్రమాన్ని గ్రామాల్లో ఫీల్డ్ కెళ్లి రైతులతో మాట్లాడి ఖచ్చితమైన రిపోర్టు తీసుకోవాలన్నారు. ఈ సర్వే 3-3-2023 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్,సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు,విఆర్ఓలు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# రైతు ఏమైతే మాకేంటి.... కాసులే ముఖ్యం

**(మొదటి పేజీ తరువాయి ) :**
నకిలీ విత్తనాలతో నష్టం జరిగిందని ఆత్మహత్యేశరణ్యమని రైతులు ఆందోళన వ్యక్తం చేసినప్పటికి వ్యవసాయ అధికారులు తూతు మంత్రంగా కంటితుడుపు చర్యలు చేపట్టి వదిలివేశారు. అధికారుల నుంచి ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయామని పలు కంపెనీలపై ఫిర్యాదు చేసినప్పటికి వ్యవసాయ అధికారులు మాముళ్లు తీసుకొని వదిలేశారని రైతులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో నూనెపల్లె ప్రాంతంలో ఒక ఎరువుల దుకాణంలో డిఏపితో పాటు వివిధ రకాల ఎరువుల కొనుగోలులో రైతులకు నకిలీవి అంటగట్టారు. వ్యవసాయ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈదుకాణం ఉంది. అయితే దుకాణయామాన్యంపై రుద్రవరం మండలానికి చెందిన రైతులు దుకాణం వద్దకు వచ్చి నకిలీవి ఇచ్చారని ఎరువుల సంచులు తెచ్చి చూపించినప్పటికి ఒక ప్రముఖ వైసీపీ నాయకుడు జోక్యం చేసుకొని దీన్ని సద్దుమణిగేలా రైతులకు నచ్చజెప్పారు. ఈసంఘటనపై ప్రభాతవార్త వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టిపట్టనట్లు వ్యవహరించారు. అధికారులు రైతులు ఫిర్యాదుచేస్తేనే మేం స్పందిస్తాం, మాకేం అంత అవసరం మాట్లాడడం విడ్డూరంగా ఉంది. సమస్య ఉందని తెలిసినప్పటికి అధికారులు సుమోటగా కేసు నమోదుచేయాల్సినప్పటికి పట్టించుకోకపోవడంలో ఉన్న అంతర య్యమేమిటో. సిపిఐ, సిపిఎం, వామపక్ష, రైతుసంఘ నాయకులు నంద్యాల నకిలీకి అడ్డాగా మారిందని కలెక్టరుకు పలు ఫిర్యాదులు చేశారు. కలెక్టరుకు సైతం తెలియకుండా వ్యవసాయ అధికారులు చేస్తున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని కలెక్టరు దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసినా రైతుకు నకిలీల బెడద తప్పడం లేదు.

# గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా బలోపేతం చేయాలి

**(మొదటి పేజీ తరువాయి ) :**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ప్రజలు పనులు మానుకుని మండలాలకు వెళ్లి వారు వెళ్లిన సమయంలో అధికారులు దొరక్క అష్టకష్టాలు పడేవారని వాటిని అధిగమించి ప్రజల ముంగిటకు సేవలు అందించేందుకు వీలుగా ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామస్థాయిలో ప్రతి పని సచివాలయం ద్వారానే జరుగుతుందని సచివాలయాలను బలోపేతం చేయకపోతే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు లభించవని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సచివాలయానికి 10మంది ఉద్యోగులు, దాదాపు 20మంది వాలంటరీలు చొప్పున మండలానికి సగటున 500మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ఇంత మంచి వ్యవస్థ ఉన్నప్పటికీ సచివాలయం ద్వారా సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా వీరితో ఎందుకు పనిచేయించడం లేదని కలెక్టర్ తహశీల్దార్,ఎంపిడిఓలను ప్రశ్నించారు. ఇంటి స్థలం,ఇళ్లు,కులధృవీకరణ పత్రంఏది కావాలన్నా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అందుకు సంబంధించి 90శాతం పని సచివాలయాల్లోనే జరుగు తోందన్నారు. ఆ పనులపై అవగాహన కల్పించకపోతే పనులు సక్రమంగా జరగవన్నారు. ఇకపై సచివాలయాల్లో సర్వీసులు పెరగాలని అలా జరగకపోతే సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సక్రమంగా స్పందించడం లేదని భావిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు తహశీల్దార్లు, ఎంపిడిఓలు భాద్యత వహించాలని స్పష్టం చేశారు. 15రోజులలోపు సర్వీసులు పెరిగేవిధంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలని ఎంపిడిఓ,తహశీల్దార్లను ఆదేశించారు. సర్వీసులు పెరగని చోట చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్‌ని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు మద్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు గ్రీవెన్స్ నిర్వహించేలా తహశీల్దార్లు, ఎంపిడిఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. అధిక రక్తహీనత జోన్‌గా ఆదోని మండలం ఉందని రక్తహీనత ఉన్న గర్భిణిస్త్రీలకు ఐరన్,పోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ ఏడాది పదవ తరగతిలో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదన్నారు. 10వ తరగతి పరీక్షలకు సంబంధించి సర్వశిక్ష అభియాన్ పిఓ నోడల్ అధికారిగా ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ గ్రామ,వార్డు సచివాలయాలపనితీరు,సేవలు అందిస్తున్న తీరు, తహశీల్దార్, ఎంపిడిఓల బాద్యతలు, విద్యాశాఖలో పర్యవేక్షణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు. డిఆర్‌డిఏ పిడి సుబ్బయ్య,జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి,జిల్లా,మండల స్థాయి అధి కారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**తుగ్గలి,డిసెంబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని డిఈఓ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తుగ్గలి, పగిడిరాయి,జొన్నగిరి,రాతన హైస్కూల్‌తో పాటు తుగ్గలి కెజిబివి,రాతన హైస్కూల్‌తో పాటు తుగ్గలి కెజిబివి,రాతన ఎస్‌టి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొని వారు తయారు చేసిన ప్రయోగమును ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రదర్శనకు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

**మంత్రాలయం,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాయలంలో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని సిపిఎం నాయకులు జయరాజు డిమాండ్ చేశారు.బుధవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని పేర్కొన్నారు. మంత్రాయంలో మెరుగైన వైద్య సదుపాయం లేక అనేకమంది మృత్యువాత పడుతున్నట్లు వెల్లడించారు.మంత్రాలయం చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యం పాలైతే ఆదోని, ఎమ్మిగనూరు,కర్నూలుకు వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించినట్లు తెలిపారు.ముఖ్యంగా ఆసుపత్రి సదుపాయం లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో అనిల్,ప్రాణేష్,మారెప్ప,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంప చెట్లలో 13 గుర్తు తెలియని ద్విచక్ర వాహనాలు

**వెలుగోడు,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** వెలుగోడు స్టేషన్ పరిధిలోని రంగమహల్ థియేటర్ వద్ద మరియు మండలం రోడ్డు పక్కన ఉన్న కంపచెట్ల పొదలలో 13 మోటారు సైకిళ్ళు పడిఉండడాన్ని పోలీసులు గుర్తించినట్లుగా ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. వాటికి సంభంధించిన యజమానుల గురించి విచారించగా ఎలాంటి ఫలితం లేక పోవడం కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు. మోటారు సైకిళ్ళకు సంభంధించిన వారు ఎవరైన వుంటే రిజిస్ట్రేషన్ పత్రాలతో వచ్చి సంప్రధించ వచ్చునని ఆయన తెలిపారు.

## 19న మార్కెట్ యాడు చైర్మన్ కానాల. కామేశ్వరమ్మ ప్రమాణస్వీకారము

**కోవెలకుంట్ల,డివంబరు 14,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మార్కెట్ యాడు చైర్మన్ బివినాగర్జునరెడ్డి పదవి కాలం ముగియడముతో అయన స్థానములో వారి పినతండ్రి కానాల.చంద్రశేఖరరెడ్డి సతీమణి కానాల.కామేశ్వరమ్మను మార్కెట్ యాడు చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈమె ఈ నెల 19న ప్రమాణ స్వీకారము చేయనున్నారు. యాడు ఏర్పడినప్పటి నుండి ఇంత వరకు మహిళలు ఎవరు చెర్మన్‌గా ఎన్నిక కాలేదు. మొదటి సారిగా కోవెలకుంట్ల మార్కెట్ యాడుకు మహిళ చైర్మన్‌గా ఎన్నిక అయింది.ఈమె మాజీ యంయల్ఏ స్వర్గీయ కానాల.అంకిరెడ్డి కోడలు కావడము విశేషము. అలాగే ఈమె భర్త కూడగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీకి సర్పంచుగా పని చేశారు. అందుకే కామేశ్వరమ్మకు ఈ చైర్మన్ పదవి వరించిందని అంటున్నారు.ఈ ప్రమాణస్వీకారమునకు స్థానిక యంయ ల్ఏ కాటసానిరామిరెడ్డి హజరు అవుతారు. ఈమెతో పాటు మరికొంత మంది డైరెక్టర్లు, అలాగే వైస్ చైర్మన్ కూడా ప్రమాణ స్వీకారము చేస్తారు.

## వందేళ్ళ చరిత్ర ఉన్న నంద్యాల...తాగునీటికి కటకట..!

**-పాలకులు పట్టించుకోరా..: మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త:**

వంద సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న నంద్యాల మున్సిపాలిటిలో చెంతనే నీరు ఉన్నా ప్రజల చింత తీరక తాగునీటికి కటకట ఉన్నా ఎమ్మెల్యేకు, అధికారులకు చీమకుట్టినట్లు కూడ లేదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అదిష్టానం పిలుపుమేరకు పట్టణంలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో 10వ వార్డులో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర టిడిపి బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుడు, పట్టణ అధ్యక్షులు ఖలీల్‌తో పాటు పలువురు ఇంటింటిని తిరిగి సమస్యలను అడిగారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం రానేలేదు పలు కాలనీల్లో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. శివారు కాలనీలకు ఇప్పటికి నీరు సరఫరా లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. పట్టణంలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. మున్సిపల్ పన్ను, ఇంటిపన్ను,నీటిపన్ను,చెత్తపన్ను కడుతున్నా మురుగునీరు, చెత్తచేదారం కాల్వల వెంట ఉన్నప్పటికి ఏ అధికారి, ఏవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి ఉపయోగపడే పలు పథకాలను ఈ వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. దేశంలోని ఏరాష్ట్రంలో కూడ ఉద్యోగులను,ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టె సంఘటనలు లేవు అని ఈరాష్ట్రంలో సకాలంలో జీతాలు, పెన్షన్లు రాక ఉద్యోగుల కుటుంబాలు మానసిక వేదన చెందుతున్నాయన్నారు. పట్టణంలో టిడిపిలో జరిగిన అభివృద్దే తప్పా శిల్పా హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలను ముంచిన జగన్ సర్కార్‌ను ప్రజలే తరిమికొట్టె రోజులు దగ్గరకువచ్చాయన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపుకోసం ప్రతికార్యకర్త, నాయకులు కష్టపడి గెలిపించుకోవాలని భూమా కోరారు. కార్యక్రమంలో అమీర్, ఇలియాస్, జియా అలితో పాటు పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## డ్రైనేజి వ్యవస్థను పట్టించుకోండి సార్...

**: మొక్కుబడిగా గడపగడపకు కార్యక్రమం**

**: దుమ్మాకొట్టిన నాయకులు..అధికారులు**

**ప్యాపిలి డిసెంబరు14 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. పలు కాలనీలలో ప్రజలు సమస్యలపై నిలదీస్తున్నారు. కార్యక్రమానికి వచ్చామా వెళ్ళామా అనే రీతిలో సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. సమస్యలను ఎవ్వరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్యాపిలిలోని మూడవ సచివాలయ పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలు వివిధ పథకాల ద్వార లబ్ధిపొందిన వివరాలను వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధులలో డ్రైనేజి కాలువలు, రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, తాము ఎవ్వరికి చెప్పుకోవాలని, ప్రజల సమస్యలను పట్టించుకోరా అని కాలనీవాసులు నిలదీశారు. పెట్రోల్ బంకు వద్ద డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయని పలుమార్లు విన్నవించినప్పటికి అధికారులు స్పందించడం లేదని ప్రజలు వాపోయారు. సమస్యలను పరిష్కరించని కార్యక్రమాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైన కాలనీలో డ్రైనేజి వ్యవస్థను పటించుకోండి సార్ అని అధికారులను కాలనీవాసులు వేడుకున్నారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని కాలనీవాసులు తెలిపారు.

## సరైన పద్ధతిలో ఇంధన వనరులను వినియోగించుకోవాలి

**బనగానపల్లె,డిసెంబర్14,ప్రభాతవార్త:** సరైన పద్ధతిలో ఇంధన వనరులను వినియోగించుకోవాలని బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.స్వర్ణలతాదేవి తెలిపారు.బుధవారం కళాశాల ఆవరణంలో భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాయతీ ఇంధన వనరుల సంరక్షణ పై అవగాహన సదస్సు స్వర్ణలతాదేవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు ఇంధన వనరుల పై అవగాహన ఉండాలని సూచించారు.అనంతరం భౌతికశాస్త్ర అధ్యాపకులు ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇంధన వనరులు రెండు రకాలని అవి సాంప్రదాయ మరియు సాంప్రదాయేతర వనరులుగా తెలిపారు.వీటిలో మనం ఎక్కువగా సాంప్రదాయక ఇంధన వనరులైన బొగ్గు,పెట్రోలియం,కలప మొదలైన వాటి పై ఆధారపడ్డామని వాటిని మనం విరివిగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.ఈ వనరులను విరివిగా వినియోగించడం వల్ల వాటి నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయని ఆయన తెలిపారు.సాంప్రదాయేతర వనరులైన సూర్యశక్తి,వాయుశక్తి,న్యూక్లియర్ శక్తి మరియు బయో ఇంధనం ఉపయోగించడం వలన మనం నిరంతరం శక్తిని పొందవచ్చునని ఆయన తెలిపారు.ఈ ఇంధనాన్ని ఉపయోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని ఆయన అన్నారు.అదే విధంగా ఆంగ్ల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ పంచభూతాలైన భూమి,అగ్ని,వాయువు,నీరు,ఆకాశం వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు వీటి పై అవగాహన పెంచుకొని వాటి రక్షణ బాధ్యతను తీసుకుని భావితరాలకు ఉపయోగపడేటట్లుగా ప్రవర్తించాలని ఆయన సూచించారు.అనంతరం వృక్షశాస్త్ర అధ్యాపకురాలు వసుంధర మాట్లాడుతూ మనకు లభించే ఇంధన వనరులను సాంకేతిక పద్ధతిలో ఉపయోగించుకుని వాటి నిల్వలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలతో ఇంధన వనరులను ఉత్పత్తి చేసే సాంకేతికతను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి,సుధాకర్‌రెడ్డి,రవికుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా మోసిన కార్యకర్తలకు ఏమి చేశారు

**: అసహనం వ్యక్తం చేసిన వైకాపా కార్యకర్తలు**

**: కార్యాలయ ప్రారంభోత్సవంలో నాయకుల ద్వజం**

**ప్యాపిలి డిసెంబరు14 ప్రభాతవార్త:** వైకాపా విజయానికి రాత్రి, పగలు అన్న తేడా లేకుండడ కష్టపడి జెండా మోసిన కార్యకర్తలకు ఏమి చేశారని వైకాపా నాయకులు గద్దం అంకిరెడ్డి ద్వజమెత్తారు. ప్యాపిలిలో వైకాపా నూతన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకుల వ్యవహారశైలిపై కార్యకర్తలు అసహనం వ్యక్తంచేశారు. గ్రామాలలో సర్పంచ్‌లుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గ్రామాలలో చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గడిచిన మూడు సంవత్సరాలలో కార్యకర్తలకు ఏమి చేశారని, మళ్లీ అధికారంలోకి వచ్చినా తమ బతుకులు ఇంతేనని ఆవేధన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలలో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, కాని వైకాపాలో కార్యకర్తలకు ఎటువంటి గుర్తింపు లేదని ద్వజమమెత్తారు. ఎంగిలి విస్తరాకు కంటే వైకాపా కార్యకర్తల అద్వాన్నంగా ఉందని వాపోయారు. సమావేశానికి హజరైన నాయకులు, కార్యకర్తలు వైకాపా అగ్ర నాయకత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్వయంగా నాయకులు, కార్యకర్తలే బహిరంగంగా నిరసనను వ్యక్తం చేస్తున్నారంటే ఫ్యాన్ వర్గీయులలో లోపల రగులుతున్న ఆవేధన ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. డోన్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి మాత్రం అడపదడప రావడం బాయిబాయి అంటూ వెళ్లడం తప్ప కార్యకర్తలకు, నాయకులకు మాత్రం అందుబాటులో ఉండటం లేదని, బుగ్గన ఏమి చేయడం లేదని స్వయంగా వైకాపా శ్రేణులు చెపుతున్నారు. నియోజకవర్గంలోని మండలాలలోని గ్రామాలలో వైకాపా నాయకులు, కార్యకర్తలలో అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. ఇప్పటికైన అధిష్టానం స్పందించి నాయకులు, కార్యకర్తలలో రగులుతున్న అసంతృప్తిని నివారించాలని లేనిపక్షంలో ఫ్యాన్ స్పీడ్‌కు బ్రేక్ పడే అవకాశాలు ఉంటాయని పలువురు చెపుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బహిరంగ సమావేశంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ద్వజమెత్తడం రాజకీయ సంచలనంగా మారిందని చెప్పవచ్చు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**జూపాడుబంగ్లా,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**
గత మూడు రోజులుగా కురిసిన మాండస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టి.డి.పి. నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గం టి.డి.పి.అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, టి.డి.పి.మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు నీట మునిగిన పంటను, కోసి ఆర బెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వరుసగా కురిసిన వర్షాల వల్ల రైతులు కోలుకోలేని పరిస్థితిలో పడ్డారని, వరి పంట మొత్తం నేల కూలడంతో మొలకలు వచ్చాయని, ఈ ప్రాంతం మొత్తం వ్యవసాయ మీద ఆధారపడిన కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని, నష్టపోయిన రైతుకు ఎకరాకు లక్ష రూపాయలు నష్ట నపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతుల ప్రభుత్వం అంటు చెప్పుకునే వైకాపా ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు మోటార్లకు మీటర్లు బిగించేందుకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. ఏపి సీడ్స్ కార్పోరేషన్ ద్వారా రైతులు పత్తి విత్తనాలు కొని పంటలు వేస్తే పంట కాపు రాక నష్టపోయారని, వారికి పంటభీమా కల్పిస్తూ నష్టపరిహారం ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నీట్ చైర్మన్ కె.శంకర్‌యాదవ్, కుమ్మరిరాముడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు న్యాయ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలి

**నందికొట్కూరు,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** విద్యార్థినీలు చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో న్యాయ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సీనియర్ న్యాయవాది జె.వెంకట్రాముడు అన్నారు. బుధవారం స్తానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత విద్య కమీషనర్ ఆదేశాల మేరకు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఫోక్సో చట్టంపై విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్భంగా న్యాయవాది వెంకట్రాముడు మాట్లాడుతు మహిళా రక్షణ కొరకు అనేక రకాల చట్టలు రావడం జరిగిందని, బాలికలు చాల అప్రమత్తంగా ఉండాలని, మాయమాటలకు లోను కాకూడదని, సమస్యలను ఎదుర్కొనే రీతిలో సమాజంపై అవగాహన ఉండాలని ఫోక్సో చట్టం యొక్క ప్రాధాన్యతను ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కన్వీనర్ డా.అమరావతి, సభ్యులు టి.జాన్సీరాణి, ఇ.లక్ష్మిదేవి, సి.సుమలత, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మధు హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఆస్పరి,డిసెంబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో మధు ఆసుపత్రి వారి సౌజన్యంతో బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా సర్పంచ్ మూలింటి రాధమ్మ చేతుల మీదుగా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధమ్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తెలియని జబ్బులతో భాదపడుతున్న వారికి ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలు ఎంతగానో దోహదం చేస్తాయని కొనియాడారు. మధు హాస్పిటల్ యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తెలిపారు. అనంతరం డాక్టర్ పి అనిల్‌కుమార్,డాక్టర్ వై లక్ష్మిల ఆధ్వర్యంలో ఉచిత రక్తపరీక్షలు, గుండె,బిపి,షుగర్,రొమ్ముగడ్డలు,కాళ్లకు గాయాలు,గర్భిణిస్త్రీలకు గర్భకోశ,అండాశయ,థైరాయిడ్ సమస్యలు అధిక బిపి,రక్తహీనత పరీక్షలు నిర్వహించి 263మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మరికొందరిని నగరంలోని ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎగ్జిక్యుటివ్ అధికారి రామాంజనేయులు,సచివాలయ ఉద్యోగులు,మదు హాస్పిటల్ మేనేజర్లు సునీల్‌కుమార్,సిద్దు,ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీనిధిబ్యాంకుకు అర్థికసంవత్సరానికి రూ. 50కోట్లు మంజూరు – జనరల్‌మేనేజర్ డాక్టర్ కృష్ణవేణి

**పగిడ్యాల, డిశంబరు 14,ప్రభాతవార్త :** మినిస్ట్రీట్రైబల్ అఫైర్ గవర్నమెంటు అఫ్ ఇండియా నుంచి మన రాష్ట్రంలో శ్రీనిధి బ్యాంకుకు ఈ అర్థిక సంవత్సరం నందు రూ. 50కోట్లు మంజూరైనట్లు నేషనల్ షెడూల్ ట్రైబ్‌డెవలప్ కార్పోరేషన్ జనరల్ మేనేజరు డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. బుధవారం పగిడ్యాలలోని ఎస్టీకాలనీ సందర్శించారు.ఎస్‌టీలకు సంబంధించిన యమునా సంఘం నందు ముగ్గురికి ఒక్కొక్కరికి రూ. 50వేలు చొప్పున రుణాలు ఇచ్చారు. రుణాలు ఏవిధంగా ముట్టాయివరి జీవనోపాధి ఎలా వుందనీ జనరల్‌మేనేజరు వారిని అడిగి తెలుసుకున్నారు. పొరకలు ముగ్గుపొడి తయారు చేసి అమ్ముకుని జీవనోపాధిపొందుతున్నామనీ తెలిపారు.గ్రూపు ఇంకా అక్టీటీద్వారా జీవనోపాధి ఏర్పాటు చేసుకుని ఇంకా అదాయం పెంపొందించుకుని అభివృద్ధిచెందాలనీ జనరల్ మేనేజరు డాక్టర్ కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఎజీఎం నాగప్రసాద్, శ్రీనిధిమేనేజరు శ్రీనివాసరావు, ఎపిఎం శ్రీనివాసులు సిసి యాపిలయ్య, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యతకు విజ్ఞాన ప్రదర్శన

**దేవనకొండ,డిసెంబరు 14,ప్రభాతవార్త :** విద్యార్థులలో దాగివున్న నైపుణ్యతను వెలికి తీసేందుకు విజ్ఞాన ప్రదర్శన ఎంతో అవసరమని జడ్‌పిటిసి కిట్టు,జడ్‌పి హైస్కూల్ ప్రదానోపాధ్యాయురాలు సుభాషిణిలు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు తెర్నేకల్,గుండ్లకొండ,కరివేముల,కుంకనూరు,కప్పట్రాళ్ల,కె వెంకటాపురం,కెజిబివి, దేవనకొండ జడ్‌పి హైస్కూల్ విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. విద్యార్థిని,విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును,పరికరాలను వారు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థులకు ఆలోచన,సాంకేతిక,శాస్త్రపరిజ్ఞానం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే విజ్ఞాన ప్రదర్శన వల్ల విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుబ్బయ్య,శివలక్ష్మీ,సుజాత, విశ్వనాథం,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజులను రద్దు చేయాలి

**ఆదోనిలీగల్, డిశంబర్14, ప్రభాతవార్త ;** కరువు జిల్లా అయిన కర్నూలు జిల్లాలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల ఫీజులను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములుగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్‌బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో అధిక వర్షాలు ఎక్కువై సరైన కాలంలో పంటలు చేతికిరాక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. విద్యార్థులు కళాశాలలో చదివేందుకు ఫీజులు కట్టాలని తల్లిదండ్రులను అడిగితే వేసినపంటలు ఎండిపోయి చేతికికి రాలేదని, ఇంకా తామెక్కడ డబ్బులు ఇవ్వగలమని తల్లిదండ్రులు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువు కోరల్లో చిక్కుకున్న విద్యార్థులు, వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు దస్తగిరి, శివప్రసాద్, మల్లికార్జున, వీరేష్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల స్థితిగతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆలూరు,డిసెంబరు 14,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న రోడ్ల స్థితిగతులపై మంత్రి గుమ్మనూరు జయరాం ప్రత్యేక దృష్టి సారించాలని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన ద్వార మాట్లాడుతూ నియోజకవర్గంలోని హొలగుంద మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో గత రెండ్రోజుల క్రితం బురదలో స్కూల్ బస్ ఇరుక్కొని పెద్దప్రమాదం తప్పిందన్నారు. చాలా గ్రామాలకు వెళ్లే రోడ్లు మోకల్లోతు గుంతలు పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

## విధ్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దుచేయాలి

**మంత్రాలయం,డిసెంబర్ 14,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్ అన్నారు.బుధవారం మంత్రాలయంలో ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో వర్షాలు అధికమై సకాలంలో పంటలు చేతికి రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా విద్యనభ్యసిస్తున్న విధ్యార్థులు ఫీజులు కట్టలేక కాలేజీలు మానేస్తున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు తమతో పాటే పిల్లలను వలసలకు తీసుకెళుతున్నట్లు చెప్పారు.మంత్రాలయం మాత్రం పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా ఉన్నట్లు తెలిపారు.మంత్రాలయం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ విద్యాసంస్థలను మాత్రం ప్రభుత్వం స్థాపించలేదని తెలియజేశారు.ప్రభుత్వ హామీల సాధనకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20వ తారీఖు వరకుజిల్లా వ్యాప్తంగా పాదయాత్ర మంత్రాలయం నుండి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాన్,కార్యదర్శి అనిల్,థామస్,రాము,ప్రవీణ్, లోకేష్,జయన్న,కిరణ్,పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితో మోక్షమార్గం : గుమ్మనూరు నారాయణ

**చిప్పగిరి,డిసెంబరు 14,ప్రభాతవార్త :** దైవభక్తితోనే శాంతిమార్గం ఉంటుందని చిప్పగిరి మండల వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ భవాణి స్వామి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం స్వగ్రామంలో భవాణి స్వాముల ఇరుముడి కార్యక్రమం,అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ భవాణి మాల ధరించి ఇరుముడి కార్యక్రమం చేపట్టడంతో పెద్దఎత్తున మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు హాజరై పూజల్లో పాల్గొని భవాణి స్వాములకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ దైవభక్తితో శాంతిమార్గము,మోక్షమార్గము దొరుకుతుందన్నారు. భవాణి మాల ధరించడం తన అదృష్టమన్నారు. ఇంత పెద్దఎత్తున ఈ ఇరుముడి కార్యక్రమానికి భక్తులతో పాటు,మండల,గ్రామ స్థాయి అదికారులు,ప్రజాప్రతినిధులు హాజరైనందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవాణి మాత ఆశీస్సులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంలకు మెండుగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్‌రాజు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఏపిఓ మాధవశంకర్,రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ నాయక్,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ,పంచాయతీ కార్యదర్శులు,నాగభూషణం,బాలమ్మ,నరేంద్ర,సిసింద్రీ, నాయక్,నరసింహ, సుధీర్, విఆర్ఓలు,వైసిపి తాలుక బూత్ కమిటీ సభ్యులు రాజన్న, బాలకృష్ణ,షేకన్న,సతీష్,గుంతకల్లు సూరితో పాటు భవాణి స్వాములు శ్రీధర్‌స్వామి,బాలాజీ స్వామి, అజయ్‌స్వామి తదితరులున్నారు.

## రైతాంగాన్ని ఆదుకోండి

**– సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు**

**తుగ్గలి,డిసెంబరు 14,ప్రభాతవార్త :**
అధిక వర్షాలు,నకిలీ పత్తి విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో నేడు పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్న దర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను పంచి ఈ ధర్నా కార్య క్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది రైతులు ఏదో ఒక రూపంలో నష్టపోతూనే ఉన్నారన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని రైతురాజు అని అందమైన పేర్లతో పిలవడం తప్ప రైతుల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమం కేంద్రంలోనూ,ఇటు రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతుల తలరాతలు మారడం లేదన్నారు. నష్టపోయిన రైతులకు రూ.50వేలు పరిహారం అందించాలని సిపిఎం జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాల ముందు దర్నాకు పిలుపునివ్వడం జరిగిందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో విద్యార్థుల్లో రక్తగ్రూపుల నిర్ధారణ



**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి అధ్వర్యంలో రక్తగ్రూపులు తెలుసుకునేందుకు సొసైటి వైస్‌చైర మ్‌న్ మారుతికుమార్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు యాకుబ్, ఉస్మాన్ బాషలు విద్యార్థుల రక్తగ్రూపుల నిరా ్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్తగ్రూపులు, రక్తదానం, రక్తహీనత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు రక్తం యొక గ్రూపు చాల అవసరం అని పేర్కొన్నారు. మొదటి విడతగా 150 మంది విద్యార్థులకు బ్లడ్‌గ్రూప్ పరీక్షలు వైద్యసిబ్బంది నిర్వహించారు. భవిష్యత్తులో అన్ని కళాశాలల్లో ఉన్నత పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రకృతి వైపరిత్యాలు, ప్రథమచికిత్స, నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, అరుణ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాల పేరుతో ప్రజలను మోసము చేస్తున్న ప్రభుత్వం



**కలుగొట్లకోవెలకుంట్ల), డిశంబరు 14, ప్రభాతవార్త :** నవరత్నాలు ఇస్తున్నామని ప్రజలను ప్రకటనలతో ప్రభుత్వం మోసము చేస్తున్నదని మండల తెలుగు దేశం పార్టి ఉపాద్యాక్షులు గడ్డం నాగార్జునరెడ్డి అన్నారు. నియోజక వర్గం తెలుగు దేశం పార్టి ఇంచార్జ బిసి జనార్దనరెడ్డి అదేశాల మేరకు కలుగొట్ల గ్రామంలో ఇదేమికర్మ కార్యక్రమమునకు బుదవారము శ్రీకారము చుట్టారు. ఈసందర్భముగా ప్రతి తలుపును తట్టి ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మోసము గురించి వివరిస్తు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా పించనులపేరుతో రాష్ట్రాన్ని అప్పుల అంద్రప్రదేశ్‌గా తయారు చేశారని చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సహాయం కంటే అయన పత్రికకు ఇచ్చే ప్రకటన ఖర్చులే అదికమని చెప్పారు. అలాగే మీఇంట్లో మీ కుమారుడికి ఇచ్చే జీతాలు కూడా నేటికి అందలేదని చెప్పారు. అలాగే మన ఇంట్లో ఉన్న ఉదో ్యగులు రిటైర్డ్ సమయంలో పని వస్తుందని దాచుకున్న సొమ్మును కూడా కాజేశారని చెప్పారు. అలాగే వైసిపి కార్యకర్తలకే అన్ని సహాయాలు అందుతున్నాయని చెప్పారు. ఎక్కడ చూసిన మహిళలకు రక్షణ లేదన్నారు. పేరుకు మాత్రమే దిశ చట్టందానికి దశ దివ లేదన్నారు. అన్ని వస్తువులకు దరలు పెంచారని చెప్పారు. పక్క రాష్ట్రంలో పెట్రోలు, డీజనల్ తక్కువ దరకు వస్తుంటే మన రాష్ట్రంలో రెండు ఇంతలు అదికమన్నారు. అలాగే ఎస్సి, బిసి కార్పరేషన్‌ద్వారా గతంలో రుణాలు పెందేవారు నేడు అవి కనుచూపు మేరలో కనిపించవని చెప్పారు. గతంలో భూమిలేని పేదలకు సీలింగు యాక్టు ప్రకారము భూమలు ఇచ్చేవారు అవి కూడా నేడు అటకు ఎక్కాయని చెప్పారు. గ్రామాల్లో ప్రజల కోసం ఏవైన పనులు చేస్తామంటే పంచాయితీ నిదులు కూడా వాడేసుకున్నారని చెప్పారు. ఇలా రాష్ట్రాని అన్ని విదాల మోసము చేస్తున్నారు అందుకే మనకు ఇదేమి కర్మా అంటున్నామని చెప్పారు. ఈయన వెంట సర్పంచు, తెలుగు తమ్ములు ఉన్నారు.

## పర్సెంటేజ్‌లపై విచారణ



**ఆలూరు, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పర్సెంటేజ్ వ్యవహారంపై ఆదోని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఉమామహేశ్వరమ్మ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సెక్టర్ల వారిగా అంగన్‌వాడి కార్యకర్తలతో ఆమె విచారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలకు సంబంధించిన కూరగాయల బిల్లులలో అధికారులు పర్సెంటేజ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో డ్రగ్స్, మాఫియాను అరికట్టండి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ మత్తుపదార్థాలు, డ్రగ్స్ ఎగుమతులు నిరాటంకంగా కొనసాగుతున్నాయని తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షులు యస్ అబ్బాస్, తెలుగు యువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ అరోపించారు. బుధవారం గంజాయికి వ్యతిరేకంగా యువత, నాయకులు, కార్యకర్తలతో కలిసి జిల్లా పార్టీ కారా ్యలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలియజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రా ష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వల్ల ఎంతో మంది యువకులు వాటికి బానిసలై తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయిని సరఫరా చేస్తున్నారని ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో యువకులు పూర్తిగా నాశనమయ్యే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు తమ అక్రమ సంపాదన కోసం రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫీయాలను పెంచి పోషిస్తు జాతిని నిర్వీర్యం చేస్తున్నారని, రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగానికి ప్రధాన కారణం నిరుద్యోగం, ఉపాధిలేని నిరుద్యోగులు అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నారని ముఖ్యమంత్రి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు తాను ప్రకటిస్తానన్న జాబ్‌క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించి, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. కార్య క్రమలో రాష్ట్ర కార్యదర్శి కె నంద్యాల నాగే ంద్రకుమార్, బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె తిరుపాల్‌బాబు, కె మహేష్‌గౌడ్, బి. రామాంజనేయులు, సనా నరసింహులు, పేరపొగు రాజు, చంద్రకళాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అత్యధిక వర్షపాతం రుద్రవరం

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా నమోదు అయ్యాయి. డిసెంబరు మాసానికి సంబంధించి 487 మి.మి. వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా ఇప్పటికే 1190 మి.మి. వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. జిల్లాలో బుధవారం కురిసిన వర్షపాతం రుద్రవరం, శిరివెళ్ల, పాణ్యం మండలాల్లో మాత్రమే నమోదు అయ్యాయి. ఈనెల 1 నుంచి 10వ తేది వరకు 29 మండలాల్లో కురిసిన వర్షాపాతం 191.88 మి.మి. నమోదు అయింది. 11వ తేదిన 659.4 మి.మి., 12వ తేది 108.0 మి.మి., 13వ తేది 226.6 మి.మి. వర్షపాతం నమోదు అయింది. రాగల వారం రోజుల్లో కూడ తేలికపాటి వర్షాలు నమోదు అవుతాయని వాతావరణశాఖ జారీచేసింది.

## కొనసాగిన గ్రామ పంచాయతీల అభివృద్ధి శిక్షణ తరగతులు

**బేతంచెర్ల, డిసెంబర్14, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధికై సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బందికి ప్రణాళికలు రూపొందించడంలో మంగళవారం ప్రారంభమైన శిక్షణ తరగతులు రెండవ రోజు బుధవారం కూడా కొనసాగాయి. ఎంపిడివో కార్యాలయం నందు ఐదు పంచాయతీలు, వెలుగు కార్యాలయం నందు ఐదు పంచాయతీల ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. మండలంలోని 20 పంచాయతీలకుగాను మొదటి రోజు పది పంచాయతీలకు, రెండవ రోజు పది పంచాయతీలకు నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో ఆయా పంచాయతీల్లోని తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య విషయాల పట్ల అవసరమైన మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచించారు. సంబంధిత శాఖల అధికారుల సూచనలతో సమన్వయం చేసుకుని వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి అంచనా



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న అధికారులు

వ్యవయాలతో రూపొందించిన ప్రణాళికల నివేదికలను ఎంపిడివో కార్యాలయానికి అందజేయాలన్నారు. ఆయా కార్యక్రమాలలో ఎంపిడివో వెంగన్న, మండల ఉపాధ్యక్షులు రంగస్వామి, ఏపీఎం లింగమయ్య గౌడ్, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయింది-తెదేపా



రామళ్లకోటలో ఇదేంఖర్మ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామక్రిష్ణఆచారి, మంచిరెడ్డిశశి

**వెల్దుర్తి, డిసెంబర్14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని హరిజనవాడలో బుధవారం ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వైకాపా ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడ్డారో ప్రజలకు వారు వివరించారు. రాబోవు రోజుల్లో తెదేపాను ఆదరించాలని కోరారు. ఆయన వెంట తెదేపా నాయకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, వీరభద్రుడు, మెకానిక్ నారాయణగౌడ్, చిన్నగోపాల్‌గౌడ్, రామచంద్రనాయుడు, సుధాకర్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని రామళ్లకోట గ్రామంలో సైతం పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు రామక్రిష్ణఆచారి, మంచిరెడ్డిశశి ఆధ్వర్యంలో నిర ్వహించారు. వారు గ్రామంలోని తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డా క ఇచ్చిన పథకాలు నిబంధనల పేరుతో ఇప్పుడు తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. వృద్దులకు ఎంతోమందికి ఫించన్‌లు, చాలామందికి రేషన్‌కార్డులు తొలగించారు. విద్యుత్‌బిలు ్లలు ఎక్కువగా వస్తే అమ్మఒడి ఆపేశారని తెదేపానాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బాబుగౌడ్, నడిపి, బజారు, మీసాలశ్రీను, మనోహార్, రమణ, అంజి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## విద్యవైజ్ఞానిక ప్రదర్శనలో గుడ్‌షెప్పర్డ్ విద్యార్థి జిల్లాస్థాయికి ఎంపిక

**నంద్యాల విద్య, డిసెంబరు 14, ప్రభాతవార్త:** నంద్యాలపట్టణంలో మండలస్థాయి విద్యవైజ్ఞానిక ప్రదర్శనలో పట్టణానికి చెందిన గుడ్‌షెప్పర్డ్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి సి రిషితా ఎంపికైనట్లు జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జేస్సీపాల్ తెలిపారు. నేటి అధునిక యుగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మానవుని మనుగడకు కష్టతరమైన కృత్రిమ శ్వాసక్రియ ద్వారా వైజ్ఞానిక ప్రదర్శనచేపట్టి అకట్టుకున్నారు. మండలస్థాయిలో జరిగిన విద్యవైజ్ఞానిక సదస్సులో రిషితా జిల్లాస్థాయికి ఎంపిక కావడంతో జిల్లా సమన్వయ కర్త కెవి సుబ్బారెడ్డి, సైన్స్‌అధికారి సుందర్‌రావు, ఎంఇఒ బ్రహ్మంతో పాటు రిషితాకు గైడ్‌గా వ్యవహారించిన పాల్‌దేవ్‌కుమార్ అభినందించారు. స్మార్ట్ అక్సిజన్ వెంటిలెటర్ అనే పరికరం నేడు సమాజంలో ఉన్న వ్యక్తులకు ఎంతో



జిల్లాస్థాయి విద్యవైజ్ఞానిక సదస్సుకు ఎంపికైన విద్యార్థి

ఉపయోగకరంగా ఉంటుందని ఈవైజ్ఞానిక ప్రదర్శన ద్వారా నిరూపించింది. పాఠశాలలోని సిబ్బంది, విద్యార్థిని తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ జేస్సీపాల్ రిషితాను అభినందించారు.

## రైతు రక్షణ కాలినడక యాత్రను జయప్రదం చేయండి



**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** డిసెంబరు 16 నుండి 20వ తేది వరకు సిపిఐ ఏపీ రైతు సంఘం అధ్వర్యంలో రైతు రక్షణ కాలినడక యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఈయాత్రలో అధిక సంఖ్యలో రైతులు సిపిఐ కార్యకర్తలు రైతు సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఆర్ భవన్ నందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు నగర అధ్యక్షులు బాబయ్యతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలు, నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పంట నష్టపరిహారం మిరప, ఉల్లికి ఎకరాకు రూ.60 వేలు కంది, అముదం, శనగ మొదలైన పంటలకు రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఖరీప్ సీజన్‌లో బ్యాంకుల్లో రైతులు తీసుకున్నరుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తు ఈనెల 16వ తేది నుంచి జిల్లా వ్యాప్తంగా సిపిఐ రైతు సంఘం అధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీ నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని కావునా యాత్రను విజయవంతం కోసం అధిక సంఖ్యలో రైతులు, ప్రజానీకం, కార్మికులు, పార్టీ కార్యకర్తలు రైతు సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇంధన వనరుల శక్తి వినియోగాన్ని తగ్గించాలి -నేడు నేషనల్ ఏనర్జీ కన్సర్వేషన్ డే



విద్యార్థులు ఇంధన వినియోగంపై ఫోటో ప్రదర్శన

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** వాతావరణ మార్పులపై నేడు వస్తున్న కాలుష్య నివారణ కోసం గ్లోబుల్ వార్నింగ్ వంటి సమస్యలు అధికమించడానికి ఇంధనశక్తి వినియోగాన్ని తగ్గించే మార్గాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాల అకాడమి పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి రవీంధ్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలతలు పేర్కొన్నారు. బుధవారం దేశంలో డిసెంబరు 14వ తేదిన నేషనల్ ఏనర్జీ కన్సర్వేషన్ డేను పాఠశాల విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఇంధన వనరులను గ్రామీణ ప్రాంతం నుంచే ఎలా అదా చేయాలి ప్రజలకు ఏవిధంగా వివరించాలి అనే అంశాలను విద్యార్థుల ప్రదర్శనచే నిర్వహించారు. మారుతున్న కాలానికనుగుణంగా వాతావరణ మార్పులపై వస్తున్న అంశాలపై ప్రజలకుఅవగాహన కలిగించాలంటే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు ఇంధనశక్తి వినియోగం వాటి అవసరత వంటి అంశాలతో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు చక్కగా అవగాహన చేసుకొని ప్రతిఇంటిలో కూడ ఇంధన వినియోగ వాడకాన్ని ఎలా తగ్గించాలో విద్యార్థులకు వివరించారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సీసీ రోడ్లను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**పత్తికొండ, డిసెంబర్14, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో ఆంజనేయనగర్, ఎమ్మెల్యే ఇంటి పరిసరాలలో నిర్మించిన సీసీ రోడ్లను గురువారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మల్లికార్జున బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పాదచారులకు, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆయా కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే శ్రీదేవి ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించి సీసీ రోడ్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. సీసీ రోడ్ల ప్రారంభోత్సవానికి ఆయా కాలనీవాసులు, ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పత్తికొండ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ నందు ఆటో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం సిఐటియు మండల అధ్యక్షులు అడ్వకేట్ కాశీ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్న యువకులు బ్రతుకుతెరువు కోసం ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని రోజుకు రూ.300లు లేక రూ.400లు ఆదాయం వస్తుందని దాంట్లోనే కుటుంబం మొత్తం జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోతున క్రమంలో ఆటో కార్మికులు బ్రతుకు భారంగా గడుపుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ చలానా పేర్లతో పోలీసులు చలానాలు కట్టించుకోవడం బావ్యం కాదన్నారు. ముఖ్యంగా ఆటో కార్మికులు ఆటోలకు ఇన్సూరెన్స్ సౌకర్యం, లైసెన్స్ అలాగే యూనిఫాం ధరించాలని కార్మికులకు సూచించారు. అనంతరం ఆటోకార్మికులనూతనకమిటీని ఎన్నుకున్నారు.

## జిల్లా కేంద్రంలో అటవీశాఖ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు



**నంద్యాల, డిసెంబరు 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాకేంద్రమైన తరువాత అటవీశాఖ సర్కిల్‌కార్యాలయాన్ని నంద్యాల డిఎఫ్ఓ వినిత్‌కుమార్ ప్రారంభించారు. నంద్యాల జిల్లా పరిధిలోని అటవీశాఖకు సంబంధించి ఏదైనా సమస్యలు, సలహాలు, ఉద్యోగులకు అందుబాటులో ఉండేవిధంగా రైతునగర్ సమీపంలోని సాయిజిత్ నగర్‌లో ఈకార్యాలయాన్నిఏర్పాటు చేశారు. డిఎఫ్ఓలు గిద్దలూరు, ఆత్మకూరు నంద్యాలకు చెందిన అలేన్, వెంకటనరసింహా, దీలిప్‌కుమార్‌లతో పాటు జిల్లాలోని పలువురు సిబ ్బంది ఈకార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర ్భంగా వారుమాటా ్లడుతూ నల్లమలప్రాంతమైన అటవీక్షేత్రాన్ని అందరం కలిసి కాపాడుకుందామని అక్రమ రవాణాను అరికట్టెందుకు ప్రతే ్యక చర్యలు తీసుకుంటున ్నట్లు వారుతెలిపారు. అటవీ సంపద మనందరి సంపద అని భావితరాలకు మన అటవీసంపదను నల్లమల అటవీప్రాంతాన్ని అందరికి అదర్శనీయంగా ఉండేవిధంగా పెంపొందించుకుందామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కాలినడకయాత్రను జయప్రదం చేయండి

**పత్తికొండ, డిసెంబర్14, ప్రభాతవార్త:** ఈనెల 16వ తేది నుండి 20వ తేది వరకు సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న కాలినడకయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలు, నకిలీ విత్తనాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ కాలినడకయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని కోతిరాళ్ల, కనకదిన్నె, పులికొండ గ్రామాలలో కాలినడకయాత్ర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ యాత్ర గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కలిగించేందుకు గ్రామాల్లో పర్యటించడం జరిగిందన్నారు. ఈ యాత్రను మద్దికెర నుండి కర్నూలు వరకు యాత్ర కొనసాగుతుందని ఈ యాత్రలో జిల్లాలోని రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**ఆదోని, డిసెంబరు 14, ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీనివాసభవన్ నుండి తిమ్మారెడ్డి బస్టాండ్ వరకు ప్రమాదకరంగా ఉన్న పాతబ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, నాయకులు తిప్పన్న, వీరేష్, శ్రీనివాసులు, తిక్కప్ప తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆద్వర్యంలో పాతబ్రిడ్జిని పరిశీలించి జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణానికి తలమానికంగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి శిథిలావస్థలో ఉంటూ ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. సంబంధిత నేషనల్ హైవే అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. బ్రిడ్జి ఇరువైపులా సైడ్‌వాల్స్ (సేఫ్టీవాల్) పడిపోయినప్పుడు మాత్రమే తాత్కాలిక మరమత్తులు చేయిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈ బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారిందని తెలిపారు. అలాగే రేణుకాంబ విలాస్ దగ్గర బ్రిడ్జిపైకి ఎక్కే మెట్లు పూర్తిగా ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, సంబంధిత అధికారులు పరిశీలించి కొత్తబ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించి నిర్మాణం వెంటనే చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు.

## పెండింగ్ చలానాలు చెల్లించండి - సిఐ యుగంధర్



**వెల్దుర్తి, డిసెంబర్14, ప్రభాతవార్త :** వాహనాలకు గతంలో వేసిన పెండింగ్ చలానాలు చెల్లించాలని వెల్దుర్తి సిఐ యు గంధర్ అన్నారు. వెల్దుర్తి సర్కిల్ కార్యాలయం ఎదుట బుధవారం సాయంత్రం సిఐతో పాటు ఎస్సై రామమోహన్‌రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న చలానాలను వాహనదారులతో కట్టించారు. ఈ సందర్భంగా వారు వాహనదారులకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడుపవద్దన్నారు. మోటర్‌బైక్‌పై ఇద్దరికి మించి వెళ్లరాదని, హెల్మెట్ వాడకం తప్పనిసరిగా ఉండాలన్నారు. రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు గురి కావదన్నారు. కుటుంబసభ్యులతో ఎమర్జెన్సీ సమయంలో వెళ్తున్నప్పుడు మీ వాహనాలు ఆపి పోలీసులు పెండింగ్ చలానాలు అడిగే వరకు రాకుండా ముందే చెల్లించి పోలీసులకు సహాకరించాలన్నారు. ఈ వాహనాల తనిఖీలో వెల్దుర్తి ఎస్సై రామమోహన్‌రెడ్డితో పాటు ఏఎస్సై బాలక్రిష్ణ, హెడ్‌కానిస్టేబుల్ నరసింహాయాదవ్, పిసిలు వీరాంజనేయులు, మోహన్‌గౌడ్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా ఉన్న బదిలీల జిఓను సరిదిద్దాలి - అసంబద్ధత నియామకాలు తీసేయాలి -ఎపీటిఎఫ్




సమావేశంలో మాట్లాడుతున్న ఎపీటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

**నంద్యాల విద్య, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో ప్రభుత్వం ఇచ్చిన జిఓను తప్పుల తడకగా ఉందని దీన్ని సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఏపీటిఎఫ్ జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, కెవి శివయ్యలు పేర్కొన్నారు. బుధవారం ఏపిటిఎఫ్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రేషనలైజేషన్, పదోన్నతులు, మెడ్జింగ్ వంటి అనేక సమస్యలు వస్తున్నాయని రాష్ట్రస్థాయి అధికారులు పరిష్కరించాలన్నారు. ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఉత్తర్వులు ఇవ్వకపోవడం ఈ బదిలీల్లో వారు అప్లయి చేయాలని అధికారులు చెప్పకపోవడం గందరగోళ వ్యవహారంగా ఉందన్నారు. ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో వీలినమై ఉంటే ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌ఎం పోస్టు కన్వర్షేన్ ఇచ్చారా లేదా హెచ్‌ఎం కొనసాగాల లేదా అనే అంశం కూడ జిఓలో స్పష్టంగా లేదన్నారు. సమస్యలను పరిష్కారంచేసిన తరువాత బదిలీలు, పదోన్నతులు, రేషనలైజేషన్ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, వీరేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్, ధరణి, ఉపేంద్రుడు, వెంకటరాముడు, మల్లేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి క్రీస్తు జననం ఓ వరం... - సువార్త ప్రసంగీకులు జాన్ క్రిస్టఫర్




సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యాలు

**ఆదోనిలీగల్, డిశంబర్14, ప్రభాతవార్త ;** మానవాళికి క్రీస్తు జననం ఓ వరమని సువార్త ప్రసంగీకులు జాన్ క్రిస్టఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆల్ క్రిస్టియన్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను దైవ వర్తమానికుడు హైదరాబాద్‌కు చెందిన బ్రదర్ జాన్ కిస్టఫర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డిప్యూటీ ఈఓ సుకుమార్, మండల విద్యాశాఖ అధికారి శివరాములు, పంచాయతీరాజ్యశాఖ ఈఈ శంకర్‌బాబు, ఏఐసీసీ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ మల్లెల డేవిడ్, ఆల్ క్రిస్టయన్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్ సుధాకర్, చెన్నయ్య, ఆదిమూర్తి, మధు, సంఘటి దేవదానం, నూటన్‌రాజు, సునీల్, రాజ్‌కుమార్, జాన్సన్, భాస్కర్, ఆవుల బసప్ప, చిన్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సువార్త ప్రసంగీకులు జాన్ క్రిస్టఫర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం ఓ గొప్ప సందేశమని చెప్పారు. యేసును స్మరించుకోవడం మన అదృష్టమని చెప్పారు. యేసుప్రభువు ఎందరికో ఆదర్శమన్నారు. అనంతరం చిన్నారులు వేసిన నృత్యాలు పలువురిని అలరించాయి.

